ప్రెస్ రిలీజ్ తేది.17-12-2020

కామారెడ్డి జిల్లాలో కోవిద్-19 సెరో సర్వైలెన్స్ పరీక్ష ఫలితాలు భారతీయ వైద్య పరిశోధన మండలి ICMR వారు కరోనా వైరస్ వ్యాప్తి పరీక్షలను రెండుసార్లు నిర్వహించడం జరిగిందని జిల్లా వైద్య అధికారి డాక్టర్ శోభారాణి తెలిపారు. రెండవ విడుత మన జిల్లాలో ఎంపిక చేసిన ప్రాంతాలందు ఆగస్టు 26, 27 తేదీలలో రెండవ విడుత సెరో సర్వైలెన్స్ ఫలితాలు ఈ విధంగా వున్నాయని తెలిపారు. చిన్నఎడ్గి, పెద్దకొడపగల్, భవానీపేట, నేరల్, ధర్మారం, ఎర్రపాడ్, తలమడ్ల, ధర్మాపూర్‌లలో 433 మంది నుండి సేకరించిన నమూనాలలో 25 మందికి పాజిటివ్ (6.3%) వచ్చిందని, పట్టణ ప్రాంతం కామారెడ్డిలో 42 మందికి సేకరించగా 5 గురికి పాజిటివ్ (11.9%) వచ్చిందని, జిల్లా వ్యాప్తంగా సరాసరి 6.9% తేలిందని తెలిపారు. జిల్లా కలెక్టరు గారి మార్గదర్శకంలో వైద్య ఆరోగ్య సిబ్బంది, లైన్ డిపార్టుమెంట్ వారి సహకారం, స్వచ్ఛంద సంస్థల సహాయ సహకారంతో మన జిల్లాలో కరోనా వ్యాప్తిని తగ్గించడం జరిగిందని తెలిపారు.

మూడవ విడుత ICMR వారు ఈనెల 21 నుండి నమూనాలు సేకరిస్తారని తెలిపారు. కరోనా నివారణకు, నియంత్రణకు ప్రతి ఒక్కరూ సహకరించాలని, తప్పకుండా మాస్క్‌లు ధరించాలని, భౌతిక దూరం పాటించాలని, తరచుగా చేతుల శుభ్రత చేసుకోవాలని, జనం గుంపులు గుంపులుగా చేరరాదని, నివారణ చర్యలు అందరూ పాటించాలని కోరారు.

-------------------------జిల్లా పౌర సంబంధాల అధికారి, కామారెడ్డి గారిచే జారీ చేయనైనది.